# ది జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ నెం. 2965, ఏలూరు

DCCB
ELURU

## సర్క్యులరు

దీ. 1-6-2000

విషయము : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల రైతు మెంబర్లకు రైతు సహకార పరపతి కార్డు కమ్ పాస్ పుస్తకము ద్వారా పరపతి సౌకర్యము కలుగజేయుట - అందుకుగాను పూర్తి వివరములతో కూడిన మార్పు చేయబడి అమలు చేయు నిర్దేశిక సూత్రములు

సూచిక : 1) జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సర్క్యులరు డి.సి.సి.బి. అడ్మిన్ 99-2000 తేది. 20-3-1999

2) ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు, హైదరాబాద్ వారి సర్క్యులరు పి అండ్ డి / యఫ్. 780/సి.కె.సి.సి., తేది 8-4-2000

జిల్లాలో అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములు రైతు సహకార పరపతి కార్డు కమ్ ప్యాసు పుస్తకము ద్వారా మెంబరు / రైతునకు పరపతి సౌకర్యము కలుగజేయుట జరుగుచున్నది. సదరు రైతు సహకార పరపతి కార్డు కమ్ పాస్ పుస్తకము అమలునకు పూర్తి వివరములతో కూడిన నిర్దేశిక సూత్రములు లోగడనే జారీ చేయబడినవి. అందుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు, హైదరాబాద్ వారు సదరు రైతు సహకార పరపతి కార్డు కమ్ పుస్తకము అమలు నందు ఏమైనా అసందిగ్ధమైన నిర్దేశిక సూత్రములను నిరోధించు నిమిత్తం నిర్దేశిక సూత్రములందు మార్పు చేయబడిన వాటితో సహా తెలియజేసియున్నారు.

ఈ దిగువ ఉదహరించిన మార్పు చేయబడిన / చేర్చబడిన అమలు నిర్దేశిక సూత్రములు విశదము నిమిత్తం అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘములకు తెలియజేయడమైనది.

1. సహకార రైతు పరపతి కార్డు కమ్ పాస్ పుస్తకము మెంబరు / రైతు, ఖరీఫ్ / రబీ సీజన్లు, వాయిదా తేదీ మరియు అప్పులు ఇచ్చు సీజనుకు సంబంధం లేకుండా క్యాష్ క్రెడిట్ కార్డు మాదిరిగా ఉపయోగించుకొనవచ్చును.

2. సహకార రైతు పరపతి కార్డు నిర్ణయించిన పరపతి పరిమితి వాడుకొనుటకు / చెల్లుబాటు / తీసుకొను సమయము ప్రతి సంవత్సరము ఏప్రియల్ 1వ తేది నుండి మార్చి 31 వ తేది వరకు కలదు.

3. మెంబర్లు ఎన్ని సార్లైననూ అతను / ఆమె / అవసరము / సౌకర్యంను బట్టి తీసుకొనుట, మరియు చెల్లించుట చేయవచ్చును. రైతు పరపతి కార్డు అక్కౌంటు నందు పూర్తి మొత్తము చెల్లించుటకు ప్రతిసారి తీసుకొను మొత్తమునకు వాయిదా 12 మాసములు.

4. రైతు పరపతి కార్డుపై నిర్ణయించిన పరపతి పరిమితి మొత్తమునకు కాలపరిమితి మూడు సంవత్సరములు మరియు ప్రతి సంవత్సరము డ్రాయల్ లిమిట్ రెన్యూవల్ చేయవలయును. సదరు రెన్యూవల్ అర్హత పొందుటకు మెంబరు పరిమితి గడువు సమయములోగా ఎక్కువ నిల్వ యున్న ప్రాప్తికి అసలు మరియు అక్రూ అయిన వడ్డీ కూడా చెల్లించి ఉండవలయును. అప్పు అర్హత పరిమితి రెన్యూవల్ కేవలం రెన్యూవల్ తేదీకి నిల్వయున్న అప్పు మొత్తం పరిగణనలోనికి కాకుండా అర్హత ప్రాముఖ్యం ఆధారంగా చేయవలయును.

5. రైతు సహకార పరపతి కార్డు అక్కౌంటు వాయిదా మీరిన మెంబరుకు ఎట్టి పరిస్థితులలో రెన్యూల్ చేయబడరాదు. రెన్యూల్ చేయుటకు మెంబరు వాయిదా వచ్చిన మొత్తము చెల్లించవలయును. అంతియే గాని ఆ తేదీలోగా నిల్వయున్న అప్పు మొత్తమునందు వాయిదా రాని మొత్తంతో నిమిత్తము లేదు.

కావున అన్ని ప్రాథమిక సహకార సంఘములయందు రైతు పరపతి కార్డు కమ్ పాస్ పుస్తకములు వాయిదా మీరని మెంబర్లనే పరిగణనలోనికి తీసుకొనకుండా అందరు మెంబర్లకు నిర్దిష్ట కార్యక్రమము ప్రకారము ఇవ్వవలయును.

అటులనే సంఘము / లేక సంబంధిత బ్రాంచిల యందు అప్పుల కొరకు వచ్చిన వసూళ్ళు / తిరిగి చెల్లించుట మొత్తంలను నిలుపు చేయకుండా షేడో అక్కౌంటులను / మరియు ప్రతి రోజు మానిటరింగు / రికన్సిలేషన్ జరుగవలయును.

అదియును గాక వడ్డీ మార్జిను మొత్తము సంఘ ప్రత్యేక ఖాతా ద్వారా, కంటిజెన్సీ ఖర్చులు, సిబ్బంది జీతములు చెల్లింపులకు ప్రత్యేక ఖాతా ద్వారా చేయబడవలయును. అట్లు చేయుట వలన వసూళ్ళు తాత్కాలికముగా కూడా మార్పు చేయబడవు.

అందువలన వసూళ్ళ సీజను మార్చి నుండి జూన్ వరకు కాకుండా సంవత్సరము పొడవునా జరుగవలయును.

కావున సదరు రైతు పరపతి కార్డు కమ్ పాస్ పుస్తకము ద్వారా అప్పులు తీసుకొను ఉపయోగములు మెంబర్లందరకు తెలియజేయవలెను.

పై విషయములు అన్నియు అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘముల రైతు / మెంబర్లకు తెలియజేయవలసినదిగా అందరు సంఘ అధ్యక్షులు మరియు / కార్యదర్శులు, బ్యాంకు సర్కిలు సూపర్ వైజర్లు, బ్రాంచి మేనేజర్లు అందరిని కోరడమైనది.

(సం.) సి. ప్రభాకరరెడ్డి
జనరల్ మేనేజర్

ఇందలి కాపీ
అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షులు / కార్యదర్శులకు
బ్యాంకు సర్కిలు సూపర్ వైజర్లు అందరికి
బ్యాంకు బ్రాంచి మేనేజర్లు అందరికి